క్లుప్తంగా

అంకితభావంతో పని చేస్తాం



ధనుంజయరెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

వెదురుకుప్పం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పార్టీని బలోపేతం చేసేందుకు తాను అంకితభావంతో పని చేస్తానని పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి పేట ధనుంజయరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ధనుంజయరెడ్డికి రాష్ట్రస్థాయి పదవి రావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం మండలంలోని పచ్చికాపల్లంలో సన్మానసభను నిర్వహించారు. కేక్ కట్ చేసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైద్యవిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలార్ ప్రకాష్, పార్టీ నాయకులు నరేష్‌రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ మునిరత్నం, ఉప సర్పంచ్ ఈశ్వరరెడ్డి, రాజవేలు, జగదీశ్ రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

జనం గుండెల్లో జగనన్న



ఎన్నికల ప్రచారంలో ఆర్కే సెల్వమణి

నగరి : జనం గుండెల్లో జగనన్న జెండా ఉందని అది సంక్షేమ పవనాలతో ఎప్పుడూ రెపరెపలాడుతూనే ఉందని మంత్రి ఆర్కేరోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి అన్నారు. సోమవారం ఆయన మున్సిపల్ పరిధిలోని బుగ్గ కండ్రిగ, ఏఎస్ కండ్రిగ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సుభిక్షమైన పాలన కొనసాగేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో దేశమ్మ ఆలయ కమిటీ చైర్మన్ వేణుబాబు, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, పార్టీ నాయకులు శశికుమార్, హరి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

పాలసముద్రం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మరోసారి సాధించడం ఖాయమని అందువల్ల రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలని జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసి యాదవ్, రైతు భరోసా చైర్మన్ పోలయ్య తెలిపారు. సోమవారం పెనుమూరు మార్కెట్ డైరెక్టర్ రమాదేవి, సర్పంచ్ నరసింహరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలసి రెండోరోజు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్ గాలి మహేష్‌బాబు, చంద్రశేఖర్‌రాజు, వరదరాజు, చిన్నవరదరాజు, సిద్ధమండడి, అరుల్, కుట్టి, ప్రేమ్‌కుమార్, రవిరెడ్డి, గోపాల్, సుమన్, ధనుంజయరెడ్డి, కేశవనన్, షణ్ముగరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

విజయపురం : మండలంలోని విజయపురం పంచాయతీకి చెందిన ముగ్గురు వలంటీర్లు సుజాత, పావన, నాగరాణి సోమవారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ బ్రహ్మయ్యకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీ అరాచకాలు భరించలేకనే తాము రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అలాగే కలియంబాకం సచివాలయ పరిధిలోని మాధవరం పంచాయతీకి చెందిన వలంటీర్లు శివయ్య, ధనశేఖర్, దినేష్, ఆలపాకం సచివాలయ పరిధిలో దేవ, జయశంకర్, వనజాక్షి, ధనలక్ష్మి సైతం తమ వలంటీర్ పదవికి రాజీనామా చేశారు.

సర్కారు స్కూళ్ల ప్రభంజనం

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ స్కూళ్లలో చదివిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కార్పొరేట్‌లను తలదన్నేలా మార్కులు సాధించారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక సర్కారు స్కూళ్ల రూపురేఖలే మారిపోయాయి. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థుల కోసం ఉచితంగా ఇంగ్లిష్ మీడియం విద్య అమలుతో పాటు పాఠ్యపుస్తకాలు, తరగతి భవనాల నిర్మాణం, టాయిలెట్లు, తాగునీరు, యూనిఫాం, షూస్, గోరుముద్ద పథకం ద్వారా మంచి నాణ్యమైన ఆహారం, తల్లుల ఖాతాల్లో నగదు జమ.. ఇలా ఒకటేమిటి అనేక సదుపాయాలు కల్పించడంతో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల తల్లి దండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- పది ఫలితాల్లో నగరి నియోజకవర్గంలో సర్కారు స్కూళ్ల విద్యార్థుల ప్రతిభ
- కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా పుత్తూరులో 22 స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత
- పుత్తూరు డివిజన్‌లో టాపర్‌గా నిలిచిన కె.లక్ష్మీప్రియ
- విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చిన ప్రస్తుత ప్రభుత్వం

పుత్తూరు: పుత్తూరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా పోటీపడుతూ మంచి మార్కులను సాధించారు. పుత్తూరు డివిజన్ పరిధిలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మొత్తం 4,959 మంది విద్యార్థులు హాజరు కాగా 4,383 మంది ఉత్తీర్ణులైనట్లు డీవైఈఓ ప్రభాకర్‌రాజు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డివిజన్ మొత్తం మీద 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. డివిజన్‌లో మొత్తం 124 పాఠశాలలకు గానూ 22 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎస్‌బీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.లక్ష్మీప్రియ 600 మార్కులకు గానూ 596 మార్కులు సాధించి డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు చెప్పారు.

పుత్తూరు పరిధిలో..

పుత్తూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఏ.ఎఫ్.మార్లియా 600 మార్కులకు గానూ 582 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు ఎంఈఓ తిరుమలరాజు తెలిపారు. రాచపాళెం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఏ.ఎస్.నితీష్ 578, టి.కె.రేవతి 574 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించినట్లు చెప్పారు. మండలం మొత్తం మీద 674 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 598 మంది ఉత్తీర్ణులయ్యారని, మొత్తం 88.72 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు వెల్లడించారు. మండలంలో మొత్తం 14 ఉన్నత పాఠశాలలకు గానూ నాలుగు స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, హెచ్ఎంలకు, ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు.



ఏ.ఎఫ్.మార్లియా



ఏ.ఎస్.నితీష్



టి.కె.రేవతి

జీడీనెల్లూరులో..

గంగాధరనెల్లూరు : మండలంలోని నెల్లేపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో అత్యధిక మార్కులు సాధించినట్లు ఎంఈఓ ఆంజినేయులు శెట్టి తెలిపారు. అందులో మొదటి స్థానం శివ 583 మార్కులు, యశ్వినా 579 మార్కులు, భవ్యశ్రీ 578 మార్కులు సాధించారని చెప్పారు. మండలంలో మొత్తం 508 విద్యార్థులకు గాను 478 విద్యార్థులు పాసయ్యారని, మొత్తం 94.1 ఉత్తీర్ణత సాధించారన్నారు.

కార్వేటినగరం టాపర్‌గా యశ్వంత్

కార్వేటినగరం: పదోతరగతి ఫలితాల్లో 588 మార్కులు సాధించి మండల టాపర్‌గా ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి యశ్వంత్ నిలిచినట్లు హెచ్ఎం కోటేశ్వర్‌రావు తెలిపారు. అలాగే సీఎస్ఐ పాఠశాలలో విద్యార్థిని నమీన 573 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. మండలంలో మొత్తం 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ విజయకుమార్ తెలిపారు.

నింద్రలో 94 శాతం ఉత్తీర్ణత

నింద్ర: మండలవ్యాప్తంగా పదోతరగతి పరీక్ష ఫలితాల్లో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీధర్ రాజు తెలిపారు. మండలంలో మొత్తం 190 మంది పరీక్షలు రాయగా అందులో 179 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన చెప్పారు. చవరంబాకం జెడ్పీ హైస్కూల్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలాగే కొత్తఅరూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని రమశ్రీ 573 మార్కులు సాధించి

నగరిలో 79.83 శాతం ఉత్తీర్ణత

నగరి : మండలంలోని 13 ఉన్నత పాఠశాలల్లో 11 ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. 844 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 677 మంది విద్యార్థులు పాసయ్యారు.



కే.స్వాతి (586)



జె.సింధుజ (580) (ఫైల్)

పేద విద్యార్థిని ప్రతిభ

శ్రీరంగరాజపురం : మండలంలోని 50 బసివిరెడ్డిపల్లి కాలనీ గ్రామానికి చెందిన విద్యార్థిని కే.స్వాతి 49 కొత్తపల్లిమిట్ట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదివింది. ఈ విద్యార్థినికి పదోతరగతిలో 586 మార్కులు రావడంతో గంగాధరనెల్లూరు నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో నిలిచింది. మండల వ్యాప్తంగా 99.7 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ అరుణాచలంరెడ్డి తెలిపారు. పుల్లూరు స్కూల్ విద్యార్థులు జె.సింధూజ (580), ఇ.ప్రవళిక (578) మార్కులు సాధించినట్లు చెప్పారు.



రమ్యశ్రీ (573)



శివ(583)



యశ్వినా(579)



భవ్యశ్రీ(578)



ఉమామహేశ్వరి



మధుప్రియ

సత్రవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కార్తిక (580), సంతోష్ (577), తమిళ్‌సెల్వన్(577), ఉమామహేశ్వరి (576) మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి శభాష్ అనిపించుకున్నారు. పుదుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శరణ్య 576 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. ఎం.కొత్తూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మధుప్రియ 559 మార్కులు సాధించింది.



యశ్వంత్(588)

వెదురుకుప్పం టాపర్‌గా లక్ష్మి



వెదురుకుప్పం: టెన్త్ పరీక్షల్లో తిరుమలయ్యపల్లెకు చెందిన విద్యార్థిని డి.లక్ష్మి 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. వెదురుకుప్పం స్కూల్‌లో వెదురుకుప్పం స్కూల్‌లో 81 శాతం పాస్ అయినట్లు ఎంఈఓ మహేశ్వర రావు తెలిపారు. ఆర్‌కేఎం పురం స్కూల్‌లో 62 శాతం, పచ్చికాపల్లం స్కూల్‌లో 64 శాతం, నల్లవెంగనపల్లె స్కూల్‌లో 62 శాతం, జక్కిదొన స్కూల్‌లో 65 శాతం, పాతగుంట స్కూల్‌లో 64 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు.

మోసాల బాబుకు గుణపాఠం చెప్పండి



ప్రచారం చేస్తున్న రామ్‌ప్రసాద్ రెడ్డి

నగరి : మోసాల బాబుకు గుణపాఠం చెప్పాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మున్సిపల్ పరిధిలోని బుగ్గ కండ్రిగ, ఏఎస్ కండ్రిగ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో ప్రజలను మోసం చేసినట్లు 2024 ఎన్నికల్లోను మోసం చేయడానికి చంద్రబాబు కొత్త గారడీతో వస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని కోరారు. ఇప్పటి వరకు అందుతున్న సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్‌రెడ్డి, ఇంద్రయ్య, మురుగ, దయానిధి, కోఆప్షన్ సభ్యులు హమీద్, ఎల్లప్పరెడ్డి, నాయకులు సలీం, మూసా, కృష్ణమూర్తి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కృపాలక్ష్మిని గెలిపించండి

కార్వేటినగరం: సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించుకుందామని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తెలు, జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి చెల్లెళ్లు డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, ప్రతిభాగాంధీ కోరారు. సోమవారం మండల పరిధిలోని కేఎంపురం, కొటార్వేడు పంచాయతీలలో ఎంపీపీ లత, సర్పంచ్ వెంకటేష్, ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. తమ తండ్రి 75 ఏళ్లుగా రోడ్లు లేని గ్రామాలకు బీటీ రోడ్లు వేయించి బస్సు సౌకర్యం కల్పించారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, వైస్ ఎంపీపీ కార్తిక్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, ఎంపీటీసీ విమల, నాయకులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించే పార్టీలోనే ఉంటాం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి ఆర్కేరోజా

- వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ మహిళా నేతలు
- కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి రోజా

నగరి: మహిళలను గౌరవించే పార్టీలోనే ఉంటామంటూ మండలంలోని కన్నికాపురం గ్రామంలోని టీడీపీకి చెందిన మహిళా నేతలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ మునస్వామి, విజయ్ కుమార్, లోకమ్మ, మోహన్, జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నగరిలోని మంత్రి నివాస కార్యాలయానికి విచ్చేసిన వారు మంత్రి రోజా సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కే.రాధ, కే.రాణి, బి.మునెమ్మ, అనసూయ, మస్తానమ్మ, పున్నమ్మ, సావిత్రి, రాణి, నాగమ్మ, కుప్పమ్మ, కృష్ణవేణి, జమున, ఇందుమతి, సరస్సు, పయని, లక్ష్మీ, నాగభూషణమ్మ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు గౌరవం ఇస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ అన్నారు.

హ్యాట్రిక్ విజయం అందించండి

పుత్తూరు: నగరి మహిళా ఎమ్మెల్యేగా మంత్రి ఆర్కే రోజాకు హ్యాట్రిక్ విజయం అందించాలని వైఎస్సార్‌సీపీ మహిళా నేతలు ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మున్సిపాలిటీ 3వ వార్డులో మంత్రి ఆర్కే రోజా కుటుంబ సభ్యులు లక్ష్మీ, లావణ్య, సుమతి, స్థానిక మహిళా కౌన్సిలర్లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు రాజేశ్వరి, హేమలత, జయలక్ష్మి, భానుమతి, షకీలా, ఇందుమతి, వైఎస్సార్‌సీపీ నాయకులు మునిరత్నం, లారీమోహన్, హరీష్, కైలాసం తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మంత్రి రోజా కుటుంబ సభ్యులు

కుంభాభిషేక పూజల్లో మంత్రి రోజా..

నింద్ర: మండలంలోని కేఆర్ పాళెం గ్రామంలో ఉన్న గీతామందిర ఆశ్రమంలో సోమవారం మహాకుంభాభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలరాతితో నిర్మించిన శ్రీకృష్ణ భగవానుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం శ్రీలక్ష్మీ నారాయణ, శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో జరిగిన మహాకుంభాభిషేకం పూజల్లో మంత్రి రోజా పాల్గొని స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, మండల కన్వీనర్ వేణురాజు, దామోదరం, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామ్ లాల్, సర్పంచ్ గౌరి, జిల్లా పార్టీ కార్యదర్శి మేరీ, నాయకులు బాబురెడ్డి, వీరయ్య తదితరలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు

నింద్ర: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగనన్నదే అని రాష్ట్ర ఉపాధి హామీ పథకం కౌన్సిల్ సభ్యులు, నగరి నియోజకవర్గ పార్టీ ఎన్నికల పరిశీలకులు మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని ఊరూరుపేట, మంగళగిరి కండ్రిగలో మేము సిద్ధం-మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లుగా సంక్షేమ పాలన సాగిందన్నారు. తిరిగి రాష్ట్రంలో ఈ సంక్షేమ పథకాలు అందాలంటే ప్రజలు మరోమారు సీఎంగా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్, వైస్ ఎంపీపీ శుభ, దుర్గాదేవి, పార్టీ మండల కన్వీనర్ వేణురాజు, ఎంపీటీసీ సభ్యులు విజేష్, కోఆప్షన్ సభ్యులు అనిల్ మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దామోదరం, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, నాయకులు మురళీకృష్ణ, మల్లికార్జున, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్యనాయుడు, ఊరూరు పేట సర్పంచ్ జయంతిప్రభాకర్ ఏకాంబరం, వెంకటరామయ్య, నాగరాజు, లోకేష్, చంద్రయ్య, కుమార్, చిరంజీవులు, మణి,రామచంద్రారెడ్డి, మునిరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఊరూరు పేటలో ఎన్నికల ప్రచారంలో నాయకులు

టీడీపీ మోసాలను ఎండగట్టండి

వెదురుకుప్పం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ అత్తూరు భీమశంకర్ రెడ్డి అన్నారు. సోమవారం వెదురుకుప్పంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాలు, అబద్ధాలు, మోసాలను ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రజలకు వివరించి ఎండగట్టాలన్నారు. సీఎం జగనన్న ప్రతి కుటుంబానికీ చేసిన మంచిని వివరిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, జేసీఎస్ కన్వీనర్ బట్టే సుబ్రమణ్యం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర కార్యదర్శి పేట ధనుంజయులు రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మునస్వామి, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ నారాయణరెడ్డి, సర్పంచ్ గోవిందయ్య, కో-ఆప్షన్ సభ్యుడు వెంకటేష్, నాయకులు పురంధర్‌రెడ్డి, హేమ శేఖర్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, నాగరాజు, శివాజి, జగదీశ్‌రెడ్డి, రాము, నరేష్‌రెడ్డి, గణపతిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భీమశంకర్ రెడ్డి

సంక్షేమం కావాలంటే జగనన్న మళ్లీ రావాలి



నెల్లేపల్లి దళితవాడలో నారాయణస్వామిపై పూలవర్షం కురిపిస్తున్న గ్రామస్తులు

- కృపాలక్ష్మిని మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఆశీర్వదించండి
- డప్పు కొట్టి డ్యాన్స్ చేస్తూ ఉత్సాహం నింపిన డిప్యూటీ సీఎం

గంగాధర నెల్లూరు : సంక్షేమం కావాలంటే మళ్లీ జగనన్నే రావాలి అని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార నిమిత్తం గంగాధర నెల్లూరు మండలంలోని నెల్లేపల్లి, కోటగరం పంచాయతీల్లో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు బాగుండాలన్నా.. సంక్షేమం కొనసాగాలన్నా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కూటమిని నమ్మితే నట్టేట మునిగినట్టే..

వెన్నుపోటుదారుడైన చంద్రబాబుది పేదలకు మంచి జరిగితే ఓర్వలేని మనస్తత్వమని, పేదలకు మంచి చేసే వారిని శత్రువులుగా చూస్తాడని, అందుకు నిదర్శనమే సంక్షేమ ప్రదాత సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై దాడి అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. కూటమి పేరుతో శత్రువులంతా ఏకమయ్యారని, పేదలకు సంక్షేమం ద్వారా అనేక పథకాల రూపంలో జీవన ప్రమాణాలు పెంచుతున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీనే అన్నారు. అలాగే తన కుమార్తె కృపాలక్ష్మిని ప్రజాసేవకు అంకితం చేస్తున్నామని, మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన డిప్యూటీ సీఎం..

నెల్లేపల్లిలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి కార్యకర్తలు, నాయకుల్లో ఉత్సాహం నింపారు. కాసేపు డప్పు కొట్టి వారితో కలిసి కాలు కదిపి డ్యాన్స్ చేశారు. నెల్లేపల్లి దళితవాడలో డిప్యూటీ సీఎం నారాయణస్వామిపై పూలవర్షం కురిపించారు. ఎంపీపీ అనిత, మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వెంకటరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వేల్కూరు బాబురెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరక నెల్లూరు కోదండన్, వైస్ ఎంపీపీలు హరిబాబు, బేబీ, మాజీ ఏఎంసీ చైర్మన్ చిన్నమ్మ రెడ్డి, సర్పంచ్‌లు గంగయ్య యాదవ్, శ్రీరాములు, నాయకులు రాజారమేష్, రమేష్ రెడ్డి, హరి, పట్టాభి రెడ్డి, కిషోర్ రెడ్డి, చంద్ర, ఎంపీటీసీ నీలమ్మ, మహిళలు పాల్గొన్నారు.



డప్పు కొట్టి డ్యాన్స్ చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్న డిప్యూటీ సీఎం



లక్ష్మీరెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

వైఎస్సార్‌సీపీ పాలనలోనే సంక్షేమం

- మంత్రి ఆర్‌కే రోజా



పాతర్కాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఆర్కే రోజా

విజయపురం : గత ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పాలన సాగిందని, అది కొనసాగాలంటే ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. సోమవారం పాతర్కాడు పంచాయతీలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటా మహిళలు హారతులు పట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నగరి నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు కృషి చేశానని, ఆ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోమారు తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని మంత్రి ఆర్‌కే రోజా కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన అంతా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సాగిందన్నారు. టీడీపీకి ఓటు వేస్తే, దొంగల ముఠాకు ఓటు వేసినట్టేనని, చంద్రబాబు ఊసరవెల్లిలా మాటలు మార్చే రకమని విమర్శించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కసారి మాట ఇస్తే, తప్పరని తెలిపారు. అలాగే నగరి నియోజకవర్గంలో తాను గత ఐదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, గర్భిణులకు అన్నదానం, పేదలకు ఎన్నో రకాలుగా సాయం అందించానని తెలిపారు. ఈ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా రెడ్డెప్పను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ , కన్వీనర్ గోపినాథ్, ఆర్‌బీకే చైర్మన్ గుణశేఖర్‌రెడ్డి, రవినాయుడు, గోవర్ధన్‌నాయుడు, ఎంపీటీసీ రాజ్‌గోపాల్, నాయకులు నార్పరాజు, శివరాజు, హరినాయుడు, భాస్కర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, రమేష్‌రాజు, బాలసుబ్రమణ్యంనాయుడు, అరుణచలం, కుమార్‌రెడ్డి, కుమార్, వెంకటమ్మ, జిల్‌దాస్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జన సైన్యమై..

ఓజీకుప్పం గ్రామంలో విస్తృత ప్రచారం

నగరి: జనమే సైన్యమై చేసిన అభివృద్ధి అజెండాగా మంత్రి ఆర్కే రోజా నగరి మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఆమె ఓజి కుప్పం గ్రామానికి ప్రచారానికి వెళ్లగా స్థానికులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లిన ఆమె గత ఎన్నికల్లో ఓటుతో తనను ఆశీర్వదించారని, ఈసారి కూడా అలాగే గెలిపించాలని కోరారు. మీ బిడ్డగా నేను చేసిన అభివృద్ధి పనులు, జగనన్న సహకారంతో అందించిన సంక్షేమం ఇదీ అని కరపత్రాలను అందజేశారు. అనంతరం స్థానికులు స్పందిస్తూ మాకు ఇంత మంచి చేస్తున్న మీకే మా ఓటు అని, ఫ్యాను గుర్తు మా గుండెల్లో ఉందని మంత్రికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, డిల్లీ, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుదర్శనం నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ హరి, స్థానిక నాయకులు మధు, సుబ్రమణ్యం, మోహన్, ఎస్.సుబ్రమణ్యం, మహేష్, నాగరాజు, బాలాజి, రామ్‌దాసు, సుందరం, విఘ్నేష్, వినోద్, సెల్వం, లోకయ్య, ధనుంజయులు, సురేష్, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేతలు

నగరి/విజయపురం : నియోజకవర్గంలోని నగరి, విజయపురం మండలాలకు చెందిన టీడీపీ నాయకులు పలువురు మంత్రి రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. నగరి మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన టీడీపీనేత మణి తన అనుచరులతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే విజయపురం మండలంలోని కేవీశ్రీరామపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మనోహర్‌నాయుడు సర్పంచ్ రజినిహరినాయుడు అధ్యక్షతన సోమవారం మంత్రి ఆర్కే రోజా సమక్షంలో ఆమె నివాసంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, హరినాయుడు, అరుణాచలం ఉన్నారు



వైఎస్సార్‌సీపీలో చేరిన మనోహర్‌నాయుడు



పార్టీలో చేరిన వారితో మంత్రి రోజా